చదువు
■ e-mail: edc@eenadu.in
10
హైదరాబాద్
ఈనాడు
బుధవారం మే 17, 2023

బీఫార్మసీ తర్వాత ఏయే అవకాశాలు?

బీ ఫార్మసీ చేసినవారికి డ్రగ్ ఇన్‌స్పెక్టర్, ఫార్మసిస్ట్, మెడికల్ రిప్రజెంటేటివ్ ఉద్యోగాలు ఉంటాయని తెలుసు. ఇవికాకుండా ఇంకా ఏయే అవకాశాలు ఉంటాయి? - ఎం.విజయ

■ అన్ని రంగాల్లోలానే ఇక్కడా ఎన్నో కొత్తకొత్త ఉద్యోగాలు వచ్చేశాయి. అనలిటికల్ కెమిస్ట్, కెమికల్ టెక్నీషియన్, క్లినికల్ రిసెర్చర్, హాస్పిటల్ డ్రగ్ కో ఆర్డినేటర్, డ్రగ్ థెరపిస్ట్, డ్రగ్ టెక్నీషియన్, పాథలాజికల్ ల్యాబ్ సైంటిస్ట్, మెడికల్ రైటర్, డ్రగ్ సేఫ్టీ అసోసియేట్, రెగ్యులేటరీ అఫైర్స్ ఆఫీసర్, ఫార్ములేషన్ డెవలప్‌మెంట్ అసోసియేట్, క్వాలిటీ కంట్రోల్/ క్వాలిటీ అస్యూరెన్స్ అసోసియేట్, కమ్యూనిటీ ఫార్మసిస్ట్ లాంటి కొలువులు కూడా అందుబాటులో ఉన్నాయి. పైన పేర్కొన్న ఉద్యోగాలు విదేశీ ఫార్మా కంపెనీల్లో చాలాకాలం నుంచి ఉన్నాయి. మనదేశంలోని ఫార్మా కంపెనీలు ఇప్పుడిప్పుడే వివిధ స్పెషలైజ్డ్ ఉద్యోగులను నియమించుకుంటున్నాయి.

- **ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్,** కెరియర్ కౌన్సెలర్

ఉపాధ్యాయ విద్యకు.. డీఈఈసెట్ దారి

బోధన రంగంలో ఆసక్తి ఉన్నవారు ఇంటర్మీడియట్ తర్వాత ఆ దిశగా అడుగులేయవచ్చు. ఈ విద్యార్హతతో రెండేళ్ల వ్యవధితో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఎల్ఈడీ) కోర్సులో చేరవచ్చు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఈ కోర్సును అందిస్తున్నాయి. డీఈఈ సెట్‌లో చూపిన ప్రతిభతో ప్రవేశాలుంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ఇటీవలే ఈ ప్రకటనలు వెలువడిన నేపథ్యంలో ఆ వివరాలు...

చిన్న వయసులోనే స్థిరమైన కెరియర్ జీవితాన్ని పొందడానికి డీఎడ్ కోర్సు దారి చూపుతుంది. తెలుగు రాష్ట్రాల్లో దీన్ని తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమాల్లో అందిస్తున్నారు. ఇంటర్మీడియట్‌లో చదివిన గ్రూపు, పరీక్ష రాయడానికి ఎంచుకున్న మాధ్యమం ప్రకారం డీఎడ్ కోర్సును సంబంధిత భాషలో పూర్తి చేసుకోవచ్చు. డీఈఈ సెట్‌లో సాధించిన మార్కుల ఆధారంగా రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయిస్తారు.

ప్రతి జిల్లాలోనూ ప్రభుత్వ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (డైట్) నడుస్తున్నాయి. ఇవి కాకుండా ఎయిడెడ్, మైనార్టీ, ప్రైవేటు సంస్థలూ డీఎడ్ కోర్సు అందిస్తున్నాయి. వీటిలో ఏ సంస్థలో ప్రవేశానికైనా డీఈఈ సెట్ రాయాల్సిందే. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో కనీస అర్హత మార్కులు (35) సాధించడం తప్పనిసరి. ఎస్సీ, ఎస్టీలకు మినహాయింపు లభిస్తుంది. 85 శాతం సీట్లు స్థానికులతో భర్తీ చేస్తారు. మిగిలిన 15 శాతం సీట్లకు అందరూ పోటీపడవచ్చు. కౌన్సెలింగ్‌తో సీట్లు కేటాయిస్తారు. ప్రభుత్వ డైట్లలో వంద శాతం, మిగిలిన సంస్థల్లో 80 శాతం సీట్లు కన్వీనర్ కోటాలో కేటగిరీ ఎ కింద భర్తీ చేస్తారు. ప్రైవేటు, మైనార్టీ సంస్థల్లో 20 శాతం సీట్లు కేటగిరీ బిలో భర్తీ అవుతాయి.

అవకాశాలిలా...

రెండేళ్ల డీఎడ్ కోర్సును విజయవంతంగా పూర్తిచేసుకుంటే ఉపాధ్యాయునిగా/ఉపాధ్యాయురాలిగా ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు బోధించవచ్చు. ప్రభుత్వ పాఠశాలల్లో నియామకాల ప్రకటన వెలువడినప్పుడు సెకెండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో ఎస్‌జీటీ అవకాశం వచ్చినవారు మొదటి నెల నుంచే రూ.30 వేలకు పైగా వేతనం అందుకుంటున్నారు. డీఎడ్ పూర్తయిన తర్వాత కేంద్రీయ విద్యా సంస్థల్లో ప్రైమరీ టీచర్ (పీఆర్‌టీ) పోస్టులకు పోటీ పడవచ్చు. దీనికోసం సీటెట్‌లో ఉత్తీర్ణత సాధించాలి. అనంతరం ప్రకటన వెలువడినప్పుడు పరీక్షలో చూపిన ప్రతిభతో అవకాశం లభిస్తుంది. వీరు రూ.35,400 మూలవేతనం పొందవచ్చు. డీఏ, హెచ్‌ఆర్‌ఏ, అన్నీ కలిపి ప్రారంభంలోనే రూ.50 వేలకు పైగా అందుకోవచ్చు.

డీఎడ్ విద్యార్హతతోనే పేరొందిన ప్రైవేటు విద్యాసంస్థల్లో ఆకర్షణీయ వేతనంతో బోధన రంగంలో రాణించగలరు. డీఎడ్‌లో పొందిన మార్కుల శాతం, సీటెట్ స్కోరు, ఆంగ్ల ప్రావీణ్యం వీటి ఆధారంగా వేతనం ఆధారపడి ఉంటుంది. పేరున్న విద్యాసంస్థలు రూ.30 వేల వరకు వీరికి జీతం అందిస్తున్నాయి. డీఎడ్ తర్వాత వీరు నేరుగా లేదా దూరవిద్యలో బీఏ/ బీఎస్సీ... తదితర కోర్సులు పూర్తిచేసుకోవచ్చు. అలాగే రెండుమూడేళ్ల బోధనానుభవంతో దూరవిద్యలో బీఎడ్ చదివే అవకాశమూ వీరికి ఉంది. ఎస్‌జీటీగా చేరినవారు అనుభవం, విద్యార్హతలతో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) కావచ్చు.

డీఈఈ సెట్ ఏపీ..

వంద మార్కుల ప్రశ్నపత్రంలో రెండు భాగాలుంటాయి. పార్ట్ ఎలో 60, పార్ట్ బిలో 40 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి రెండున్నర గంటలు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. పార్ట్ ఎలో టీచింగ్ ఆప్టిట్యూడ్ 5, జనరల్ నాలెడ్జ్ 5, ఇంగ్లిష్ 5, తెలుగు 5, ఆప్షనల్ లాంగ్వేజ్ (తెలుగు, ఇంగ్లిష్, తమిళం, ఉర్దూల్లో ఏదో ఒకటి) 10, మ్యాథ్స్ 10, జనరల్ సైన్స్ 10, సోషల్ స్టడీస్ 10 ప్రశ్నలు వస్తాయి. సబ్జెక్టు, లాంగ్వేజ్ ప్రశ్నలన్నీ 6 నుంచి పదో తరగతి సిలబస్‌లో ఉన్న అంశాల నుంచే అడుగుతారు. పార్ట్ బి అభ్యర్థి ఇంటర్మీడియట్‌లో చదివిన గ్రూపు, ఎంచుకున్న విభాగం బట్టి మారుతుంది. మ్యాథ్స్/ ఫిజికల్ సైన్స్/ బయాలజీ/ సోషల్ స్టడీస్‌లో 40 ప్రశ్నలు ఇంటర్మీడియట్ పాఠ్యాంశాల నుంచే అడుగుతారు. మ్యాథ్స్ తీసుకున్నవారికి మొదటి ఏడాది నుంచి 20, రెండో సంవత్సరం నుంచి 20 ప్రశ్నలు వస్తాయి. ఫిజికల్ సైన్స్ ఎంచుకుంటే ఫిజిక్స్ 20, కెమిస్ట్రీ 20 ప్రశ్నలు అడుగుతారు. బయాలజీ వారికి బోటనీ 20, జువాలజీ 20 ప్రశ్నలు ఉంటాయి. సోషల్ స్టడీస్‌లో హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్ ఒక్కో సబ్జెక్టు నుంచి 13 లేదా 14 ప్రశ్నలు చొప్పున మొత్తం 40 వస్తాయి. పరీక్ష తెలుగు, ఇంగ్లిష్, తమిళం, ఉర్దూ మాధ్యమాల్లో నిర్వహిస్తారు. అభ్యర్థి నచ్చిన మాధ్యమం ఎంచుకోవచ్చు.

సన్నద్ధత

ఈ పరీక్షలో విజయానికి ఇంటర్మీడియట్ సిలబస్‌పై పట్టు తప్పనిసరి. అభ్యర్థి ఎంచుకున్న గ్రూపు ప్రకారం ఇంటర్ పాఠ్యపుస్తకాలు బాగా చదవాలి. పరీక్షలో ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సమాన ప్రాధాన్యం ఉంది. అందువల్ల రెండేళ్ల పాఠ్యపుస్తకాలపైనా సమానంగా శ్రద్ధ వహించాలి. వీటిని చదివిన తర్వాత పాత ప్రశ్నపత్రాలను అధ్యయనం చేయాలి. పాఠ్యాంశాలవారీ లభిస్తోన్న ప్రాధాన్యం, ప్రశ్నల స్థాయి గమనించాలి. అందుకు తగ్గట్టు మరోసారి సన్నద్ధం కావాలి. వీలైనన్ని మాదిరి ప్రశ్నలు, మోడల్ పేపర్లను సాధన చేయాలి. సంబంధిత గ్రూపుల వారీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీల ప్రశ్నపత్రాలు అధ్యయనంలో ఉపయోగపడతాయి. పార్ట్ ఎలో సబ్జెక్టు ప్రశ్నలకు హైస్కూలు 8,9,10 తరగతుల మ్యాథ్స్, సైన్స్, సోషల్, తెలుగు, ఇంగ్లిష్ పుస్తకాలు బాగా చదివితే ఎక్కువ మార్కులు పొందవచ్చు.

సీట్ల కేటాయింపు: ఏపీలో ఇంటర్మీడియట్‌లో చదివిన గ్రూపుల వారీ డైట్లలో సీట్లు కేటాయిస్తారు. మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ ఒక్కో విభాగానికి 25 శాతం చొప్పున సీట్లు లభిస్తాయి. మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్ సీట్లకు ఎంపీసీ; బయలాజికల్ సైన్స్ సీట్లకు బైపీసీ, సోషల్ స్టడీస్ సీట్లకు సీఈసీ, హెచ్ఈసీ గ్రూపుల వారు పోటీపడవచ్చు. ఏపీలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక్కో దాంట్లో 50 చొప్పున 33 డైట్‌ల్లో 1650 సీట్లు ఉన్నాయి.

డీఈఈ సెట్ తెలంగాణ...

ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున వంద మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. అభ్యర్థులు తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమాల్లో పరీక్ష రాసుకోవచ్చు. ఇందులో మొత్తం 3 విభాగాలు ఉంటాయి. పార్ట్-1లో జనరల్ నాలెడ్జ్, టీచింగ్ ఆప్టిట్యూడ్ 10 ప్రశ్నలు వస్తాయి. పార్ట్-2లో తెలుగు మీడియంలో పరీక్ష రాసేవారికి జనరల్ ఇంగ్లిష్ 10, జనరల్ తెలుగు 20 ప్రశ్నలు వస్తాయి. అదే ఇంగ్లిష్ మీడియం అయితే జనరల్ ఇంగ్లిష్ 20, జనరల్ తెలుగు 10 ప్రశ్నలు ఉంటాయి. పార్ట్-3లో మ్యాథ్స్ 20, ఫిజికల్ సైన్సెస్ 10, బయలాజికల్ సైన్సెస్ 10, సోషల్ స్టడీస్ 20 చొప్పున ప్రశ్నలు వస్తాయి.

సన్నద్ధత

సబ్జెక్టు, లాంగ్వేజ్ ప్రశ్నలన్నీ తెలంగాణ పదో తరగతి సిలబస్ స్థాయిలోపే ఉంటాయి. అందువల్ల 6 నుంచి 10 తరగతుల పాఠ్యపుస్తకాలు బాగా చదువుకుంటే సరిపోతుంది. ఇంటర్మీడియట్ పాఠ్యాంశాలు చదవాల్సిన పనిలేదు. తెలంగాణ డీఈఈ సెట్ పాత ప్రశ్నపత్రాలు అధ్యయనం చేయాలి. ఆర్‌జేసీ, పాలిటెక్నిక్ పాత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లు సన్నద్ధతలో ఉపయోగపడతాయి. పరీక్షకు ముందు వీలైనన్ని మాక్ టెస్టులు రాయాలి. డీఈఈ సెట్‌లో సాధించిన స్కోరు, రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయిస్తారు. ఇంటర్మీడియట్‌లో చదివిన గ్రూపుతో సంబంధం లేదు. నమూనా పరీక్ష వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది. పరీక్షకు ముందు దాన్ని రాస్తే అవగాహన పెరుగుతుంది.

అర్హత: 50శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణత. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 45 శాతం. ఒకేషనల్ విద్యార్థులు అనర్హులు. సెప్టెంబరు 1 నాటికి 17 ఏళ్లు నిండాలి. గరిష్ఠ వయః పరిమితి లేదు.

ముఖ్య తేదీలు

ఏపీ
దరఖాస్తులు: మే 27లోగా ఫీజు చెల్లించి, మే 28 లోపు దరఖాస్తు చేసుకోవాలి.
పరీక్షలు: జూన్ 12, 13 తేదీల్లో
వెబ్‌సైట్: https://apdeecet.apcfss.in/

తెలంగాణ
దరఖాస్తులు: మే 22 వరకు స్వీకరిస్తారు
పరీక్ష తేదీ: జూన్ 1
వెబ్‌సైట్: http://deecet.cdse.telangana.gov.in/

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

ఐసర్-భోపాల్‌లో నాన్‌టీచింగ్ స్టాఫ్

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్(ఐసర్) 77 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: లైబ్రేరియన్, సూపరింటెండింగ్ ఇంజినీర్, డిప్యూటీ రిజిస్ట్రార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, మెడికల్ ఆఫీసర్, జూనియర్ ఇంజినీర్, టెక్నికల్ అసిస్టెంట్ తదితరాలు.

అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ బీఎస్సీ/ బీఈ/ బీటెక్/ బ్యాచిలర్స్ డిగ్రీ/ డిప్లొమా/ ఎంబీబీఎస్/ ఎంసీఏ/ మాస్టర్స్‌డిగ్రీ/ పీహెచ్‌డీ.

ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 14.06.2023. **వెబ్‌సైట్:** https://www.iiserb.ac.in/

ప్రవేశాలు

జేఎన్ఏఎఫ్ఏయూలో బీఎఫ్ఏ, బీడిజైన్

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ జేఎన్ఏఎఫ్ఏయూ, అనుబంధ కళాశాలల్లో బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ ప్రోగ్రాంలలో ప్రవేశాలకు సంబంధించి ఫైన్ ఆర్ట్స్ అండ్ డిజైన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (ఎఫ్ఏడీఈఈ) నిర్వహిస్తోంది.

కోర్సు	సీట్లు
1. బీఎఫ్ఏ (అప్లైడ్ ఆర్ట్)	50
2. బీఎఫ్ఏ (పెయింటింగ్)	35
3. బీఎఫ్ఏ (స్కల్ప్చర్)	20
4. బీఎఫ్ఏ (యానిమేషన్)	60
5. బీఎఫ్ఏ (ఫొటోగ్రఫీ)	50
6. బీడిజైన్(ఇంటీరియర్ డిజైన్)	60

అర్హత: ఇంటర్మీడియట్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.

ప్రోగ్రాం వ్యవధి: నాలుగేళ్లు

ఎంపిక: ప్రవేశ పరీక్ష, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా.

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.1,800 (ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.900).

ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు చివరి తేదీ: 05-06-2023. రూ.2,000 ఆలస్య రుసుముతో **దరఖాస్తుకు చివరి తేదీ:** 12-06-2023. **ప్రవేశ పరీక్ష తేదీలు:** 17-06-2023, 18-06-2023. **వెబ్‌సైట్:** https://jnafauadmissions.com/

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ ప్రోగ్రాం

తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ ప్రోగ్రాంలో ప్రవేశాలకు మహిళా అభ్యర్థుల నుంచి ఆఫ్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: పీజీతో పాటు యూజీసీ-నెట్/ యూజీసీ- సీఎస్ఐఆర్ నెట్/ గేట్/ సీఈఈడీ తదితర జాతీయస్థాయి అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలి. **సైన్సెస్:** అప్లైడ్ మైక్రోబయాలజీ, ఇండస్ట్రియల్ మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, హోమ్ సైన్స్, ఫుడ్ టెక్నాలజీ, ఫుడ్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్, బోటనీ, జువాలజీ, సెరికల్చర్, ఫార్మాస్యూటికల్ సైన్సెస్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్. **సోషల్ సైన్సెస్:** బిజినెస్ మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, ఎడ్యుకేషన్, ఇంగ్లిష్, లా, మ్యూజిక్, డ్యాన్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్, సోషల్ వర్క్, తెలుగు, ఎకనామిక్స్, ఉమెన్స్ స్టడీస్. **ఎంపిక:** ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా. **దరఖాస్తు రుసుము:** జనరల్ అభ్యర్థులకు రూ.2000; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.1300. **ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 31-05-2023.
వెబ్‌సైట్: https://www.spmvv.ac.in/

అప్రెంటిస్

ఐఐఎస్ఈఆర్ మొహాలిలో ..

పంజాబ్ రాష్ట్రంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) మొహాలి 15 ట్రేడ్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

అర్హతలు: 10+2, బీకాం/ బీఏ/ బీబీఏ/ బీసీఏ/బీఎస్సీ/ డిగ్రీ/ పీజీ డిప్లొమా/ డిప్లొమా. **వయసు:** 18-25 సంవత్సరాల మధ్య ఉండాలి. **నెలవారీ స్టైపెండ్:** రూ.14,000. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'ది రిక్రూట్‌మెంట్ సెల్, ఐఐఎస్ఈఆర్, సెక్టార్-81, మనౌలీ, మొహాలీ, పంజాబ్'కు పంపించాలి.

దరఖాస్తుకు చివరి తేదీ: 22.05.2023.
www.iisermohali.ac.in/

గ్రాడ్యుయేట్/ టెక్నీషియన్

హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఏడాది అప్రెంటిస్‌షిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

★ గ్రాడ్యుయేట్ అప్రెంటిస్: 17 ★ టెక్నీషియన్ అప్రెంటిస్: 30 ★ డిప్లొమా అప్రెంటిస్: 23

మొత్తం ఖాళీలు: 70.

విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్. **అర్హత:** కనీసం 60 శాతం మార్కులతో బీఈ/ బీటెక్, డిప్లొమా ఇంజినీరింగ్ (కమర్షియల్ ప్రాక్టీస్) ఉత్తీర్ణులై ఉండాలి. **నెలవారీ స్టైపెండ్:** గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌లకు రూ.9000; టెక్నీషియన్/డిప్లొమా అప్రెంటిస్‌లకు రూ.8000.

ఎంపిక: డిగ్రీ/ డిప్లొమాలో అభ్యర్థుల అకడమిక్ స్కోరు ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 02.06.2023.

వెబ్‌సైట్: https://www.nrsc.gov.in/

మెడికల్ డివైజెస్ కోర్సులు చేద్దామా?

దేశానికి వైద్యులు ఎంత అవసరమో... వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలూ అంతకంటే అవసరం. ఎప్పటికప్పుడు ఎదురవుతున్న కొత్త సవాళ్లను అధిగమించడానికి ఆరోగ్య పరికరాల తయారీ జరుగుతూనే ఉండాలి. అనారోగ్యాన్ని గుర్తించడంలో, దాన్ని నయం చేయడంలో ఈ యంత్రాలది కీలకపాత్ర. అందుకే ప్రస్తుతం ఈ రంగంలో దేశీయ సంస్థలు అధిక సంఖ్యలో ప్రయోగాలు చేస్తున్నాయి. దీంతో ఉద్యోగావకాశాలూ పెరిగాయి. ఇందులో కెరియర్ గురించి మరింత విపులంగా పరిశీలిస్తే..

ఆరోగ్య పరికరాలు, యంత్రాల తయారీ ఎంత అధికంగా జరిగితే అంత ఎక్కువగా ప్రాణాలు కాపాడగలుగుతాం. మెడికల్ డివైజెస్ తయారీ - నిర్వహణలో నిపుణులు సంస్థలకు సాయపడతారు. ఈ పరికరాలు వ్యాధుల గుర్తింపు, నియంత్రణ, నివారణకు ఉపయోగపడతాయి. ప్రస్తుతం ఇది అధిక శాతం ప్రైవేటు రంగంలోనే ఉంది. వేగంగా, ప్రభావవంతంగా వైద్యం అందించడంలో ఈ డివైజెస్ కీలకపాత్ర పోషిస్తాయి.

« ఈ రంగంలో పనిచేసే నిపుణులకు కొత్తగా వచ్చే మెడికల్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్, మార్కెట్ అప్రూవల్, మేనేజ్‌మెంట్ వంటి విధులుంటాయి. డాక్టర్ల పనిలో ఉపయోగించే పరికరాల ఫంక్షనల్ టెస్టింగ్, నిర్వహణ కూడా చేస్తుంటారు. మెడికల్ టెక్నాలజీలో పట్టా ఉన్నవారికి ఇది సరిగ్గా సరిపోయే రంగం. ఎంతో కొంత పని అనుభవం ఉండటం ఇంకా కలిసొచ్చే అంశం. వీరికి బలమైన ఇంజినీరింగ్ నైపుణ్యాలతోపాటు మెడిసిన్, బయాలజీ పరిజ్ఞానం అవసరం. థర్మామీటర్ వంటి సాధారణ పరికరాల నుంచి అతి క్లిష్టమైన బ్రెయిన్ స్టిమ్యులేషన్ ఇంప్లాంట్స్ వరకూ అన్నీ ఈ కోవలోకే వస్తాయి.

కంపెనీలు

మనదేశంలో ఈ రంగంలో ఇప్పటికే వివిధ కంపెనీలు ఉద్యోగార్థులకు అవకాశం కల్పిస్తున్నాయి. హిందుస్థాన్ సిరంజెస్ అండ్ మెడికల్ డివైజెస్, ఆప్టో సర్క్యూట్స్, విప్రో జీఈ హెల్త్‌కేర్, 3ఎం ఇండియా, మెడ్‌ట్రోనిక్, జాన్సన్ అండ్ జాన్సన్, నోవార్తిస్ ఏజీ, అబోట్, జిమ్మర్ బయోమెట్ ఇండియా, ఎడ్వర్డ్స్ లైఫ్ సైన్సెస్, స్ట్రైకర్, బోస్టన్ సైంటిఫిక్, బీపీఎల్ హెల్త్‌కేర్, ట్రివిట్రోన్ హెల్త్‌కేర్, బయోపోర్ సర్జికల్స్ వంటి కంపెనీలెన్నో నిపుణుల కోసం ఎదురుచూస్తున్నాయి. శిక్షణ అనంతరం వీటిలో ప్రయత్నించవచ్చు.

కేంద్రం 2020లో 'ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) స్కీమ్ ఫర్ మెడికల్ డివైజెస్' మొదలుపెట్టింది. అలాగే మెడికల్ పార్క్స్ వంటివి ఏర్పాటు చేయడం ఈ రంగంలో అభివృద్ధిని మరింత వేగవంతం చేసింది.

2020 ఆర్థిక సంవత్సరంలో మెడికల్ డివైజెస్ రంగంలో విదేశీ పెట్టుబడులు ముందు సంవత్సరంతో పోలిస్తే ఒకేసారి 98 శాతం పెరిగాయి. 2019లో రూ.1,108 కోట్లు ఉంటే, 2020లో ఇది రూ.2,196 కోట్లకు చేరింది.

నిజానికి ఇప్పుడు మనం ఈ వస్తువుల కోసం అధికశాతం విదేశీ దిగుమతులపై ఆధారపడుతున్నాం. కానీ వచ్చే ఏళ్లలో దీన్ని తగ్గించి దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం రంగం సిద్ధమవుతోంది. 2025-26 నాటికి భారత్ ఇందులో స్వయంప్రతిపత్తి సాధిస్తుందని అంచనా వేస్తున్నారు.

అర్హత

ఈ రంగంలో ప్రవేశించేందుకు సైన్స్, బయాలజీ సంబంధిత సబ్జెక్టులు చదివి ఉండాలి. వీటికి తోడు సమస్యలను పరిష్కరించే నైపుణ్యం, కొత్త తరహా ఆలోచనలు చేయడం, ఆవిష్కరణల పట్ల ఆసక్తిగా ఉండటం అవసరం.

« మెడికల్ డివైజెస్‌లో చాలా రకాలున్నాయి. హెల్త్‌కేర్ రంగంలో వాడే ఎటువంటి యంత్రాన్ని అయినా మెడికల్ డివైజ్ అనవచ్చు. ఎక్స్‌రే మెషీన్స్, ప్రోస్టటిక్ ఆర్గాన్స్, ఎంఆర్ఐ స్కానర్స్.. సిరంజిలు, గ్లోవ్స్, మాస్క్స్ వంటివి తయారుచేసే యంత్రాలన్నీ ఈ పరిధిలోకే వస్తాయి.

« జపాన్, చైనా, దక్షిణ కొరియాల తర్వాత ప్రపంచంలో వైద్యపరికరాల తయారీలో టాప్ 20 దేశాల్లో భారత్ 4వ స్థానంలో ఉంది. ప్రస్తుతం మన దేశంలో మెడికల్ డివైజెస్ మార్కెట్ విలువ దాదాపు రూ.90 వేల కోట్లు. మిగతా మార్కెట్లతో పోలిస్తే భారత్ ఇందులో వేగంగా ఎదుగుతోంది. 2030 నాటికి ఇది నాలుగురెట్లు పెరుగుతుందని అంచనా. భారత్‌ను ఈ మార్కెట్‌కు గ్లోబల్ హబ్‌గా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అంతే కాకుండా దేశీయంగా ఉత్పత్తి పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తోంది.

« మెడికల్ డివైజెస్ కోర్సుల్లో డయాగ్నొస్టిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్ వంటివి నేర్పిస్తారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడిక్టివ్ మాన్యుఫాక్చరింగ్ బయోసెన్సార్స్, మెడికల్ ఇమేజింగ్ అండ్ బయోమెడికల్ సిగ్నల్ ప్రాసెసింగ్, కాడ్-కామ్ డిజైన్, బయో మెటీరియల్స్ వంటివి కూడా ఇందులో భాగం. ప్రోటోటైపింగ్‌లో సరికొత్త ఆలోచనలు చేసేలా ఈ కోర్సులు సాగుతాయి.

ఉద్యోగావకాశాలు

ప్రస్తుతం ఈ రంగంలో అధికంగా ఉద్యోగావకాశాలున్నాయి. సాంకేతిక నైపుణ్యం, గ్రాడ్యుయేషన్ ఉన్నవారికి ఎక్కువ డిమాండ్ ఉంది. డిజైన్, కాన్సెప్ట్ డెవలప్‌మెంట్, క్లినికల్ ఇన్వెస్టిగేషన్ వంటి విభాగాల్లో నిపుణులు అవసరం అవుతారు. సీడీఎస్‌సీవో, స్టేట్ లైసెన్సింగ్ అథారిటీ, నోటిఫైడ్ బాడీస్, ఎక్స్‌పోర్ట్ అథారిటీస్‌లో ఎక్కువగా వీరి అవసరం ఉంది. ఉన్నత విద్యావకాశాలకూ కొదవలేదు. మెడికల్ డివైజెస్ మేనేజ్‌మెంట్‌లో పీజీ డిప్లొమా, ఎగ్జిక్యూటివ్ డిప్లొమా వంటివి చదవొచ్చు. ఐఐటీ మద్రాస్ తాజాగా మెడికల్ సైన్సెస్ అండ్ ఇంజినీరింగ్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టింది. ఇందులో ప్రముఖంగా డివైజ్ ఆవిష్కరణలపై దృష్టిపెడతారు. ఇటువంటి డిగ్రీలు మరిన్ని ఇన్‌స్టిట్యూట్ల ద్వారా అందుబాటులో ఉన్నాయి.

నైపర్‌లో కోర్సులు

నైపర్‌లో మెడికల్ డివైజెస్ డిపార్ట్‌మెంట్‌లో దీనికి సంబంధించిన కోర్సులను ప్రత్యేకంగా అందిస్తున్నారు. ఫార్మాస్యూటికల్ సైన్స్‌ను ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీతో కలగలిపి ప్రత్యేకమైన ఎం.టెక్ ప్రోగ్రామ్‌గా డిజైన్ చేశారు. ఇందులో అకడమిక్స్‌తోపాటుగా మెడికల్ డివైజ్ టెస్టింగ్, రిసెర్చ్ వంటివి జరుగుతాయి. దీంతోపాటు పీహెచ్‌డీ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంది. మెడికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, బేసిక్ ఎలక్ట్రానిక్స్, డివైజ్ ఫాబ్రికేషన్, టెస్టింగ్ వంటివన్నీ ఇందులో నేర్పుతారు.

ఇంకా.. : ఈ రంగంలో కోర్సుల పరిధి ఎక్కువ. విభిన్నమైన నైపుణ్యాలు సాధన చేసే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌లో ఫార్మాస్యూటికల్స్ అండ్ మెడికల్ డివైజ్ ఇన్నోవేషన్స్, ఇంట్రడక్షన్ టు మెడికల్ సాఫ్ట్‌వేర్, డిజైన్ ఆఫ్ ఎక్స్‌పరిమెంట్స్, హెల్త్‌కేర్ మార్కెట్ ప్లేస్, మెడికల్ టెక్నాలజీ అండ్ ఎవల్యూషన్, రెగ్యులేటరీ అఫైర్స్, రిస్క్ మేనేజ్‌మెంట్, ప్రాసెస్ వ్యాలిడేషన్... వంటి కోర్సులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో చేసే అవకాశం ఉంది.

– **డా.యూ.ఎస్.ఎన్.మూర్తి,** డైరెక్టర్ నైపర్, గువాహటి

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

వీడియో మేకింగ్/ ఎడిటింగ్

సంస్థ: మెరు అకౌంటింగ్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: మే 23
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రొ, ఫైనల్ కట్ ప్రొ, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/766875

ఫీల్డ్ సేల్స్

సంస్థ: ఫస్ట్‌రికాజ్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: మే 23
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/4acd43

ప్రీ-సేల్స్ కన్సల్టేషన్

సంస్థ: ఐడియా అషర్
స్టైపెండ్: నెలకు రూ.8,000-15,000
దరఖాస్తు గడువు: మే 25
అర్హతలు: ప్రీ-సేల్స్ కన్సల్టేషన్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/bec99c

సేల్స్ అసిస్టెన్స్

సంస్థ: ఇన్‌ఫోవేర్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: మే 25
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, సేల్స్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/d4b1dc

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: యాడ్‌రీచ్ మీడియా
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: మే 25
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యం
☛ internshala.com/i/5db626

హైదరాబాద్‌లో

సివిల్ ఇంజినీరింగ్

సంస్థ: ఆర్చిలైట్ కన్‌స్ట్రక్షన్ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: మే 17
అర్హతలు: ఆటోక్యాడ్, ఆటోడెస్క్ రెవిట్, ఇంజినీరింగ్ డ్రాయింగ్, ఇంగ్లిష్ రాయడం, హిందీ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్ నైపుణ్యాలు
☛ internshala.com/i/76ad22

టెలిసేల్స్

సంస్థ: ఎపిసియో బిజినెస్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: మే 21
అర్హతలు: టెలిసేల్స్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/b76ca7

డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆఫీసర్

సంస్థ: వియ్‌మేక్‌స్కాలర్స్
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: మే 22
అర్హతలు: ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/677349